ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
గురువారం 15 ఫిబ్రవరి 2024



ఘనంగా వసంత పంచమి వేడుకలు 8

8 పోలింగ్ సిబ్బంది వివరాలు నమోదు చేయాలి





సిరిసిల్లలో వివరాలు సేకరిస్తున్న సెస్ సిబ్బంది

గృహజ్యోతి సర్వే పూర్తయ్యేనా?

- జిల్లాలో 1.78 లక్షల టార్గెట్
- ఇప్పటి వరకు 99064 కనెక్షన్ల వివరాలు మాత్రమే ఆన్‌లైన్
- ఆసక్తి చూపని అద్దెకుండేవారు
- సెస్ సిబ్బంది వస్తారా.. కార్యాలయాలకు వెళ్లాలా
- వివరాల సేకరణపై ఇంకా అస్పష్టతే
- సెస్ సిబ్బంది వివరాలు తీసుకుంటారని ప్రకటించిన అధికారులు
- క్షేత్ర స్థాయిలో వివరాల నమోదుకు పరుగులు
- నేటితో ముగియనున్న వివరాల ఆన్‌లైన్
- సిరిసిల్ల ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా పది కౌంటర్ల ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

గృహజ్యోతి పథకం అమలుపై లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. మీటర్ రీడర్లు, సిబ్బంది నేరుగా వచ్చి వివరాలు తీసుకుంటారని అధికారులు ప్రచారం చేసినా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు వేరేలా ఉన్నాయి. జిల్లాలో సెస్ సిబ్బంది మూడు రోజులుగా వివరాల సేకరణకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లోని వార్డులు, గ్రామాల్లోకి వెళ్తున్నా ఒకే చోట కూర్చొని వివరాలు సేకరించడంతో సమాచారం అందక కొందరు, ఇంటికే వస్తారని మరికొందరు భావించి వెళ్లకపోవడంతో వివరాల సేకరణ వేగవంతం కావడం లేదు. విస్తృతంగా ప్రచారం లేకపోవడం కూడా గృహజ్యోతి పథకంలో లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్ కావడం లేదు. సెస్ అధికారులు స్పాట్ బిల్లింగ్ మిషన్‌లోనే వివరాలను నమోదు చేసే విధంగా సాఫ్ట్‌వేర్ రూపొందించారు. సిబ్బందికి మొబైల్ ద్వారా కూడా నమోదు చేయడానికి ఏర్పాట్లు చేశారు. విద్యుత్ మీటర్ల కనెక్షన్ల ప్రకారం ఆధార్, రేషన్‌కార్డు ఫోన్ నంబర్ల వివరాలు నమోదు చేస్తున్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వారికి మార్చి నెలలో జీరో బిల్లు వచ్చే విధంగా వివరాలను పొందుపరుస్తున్నారు.జిల్లాలో ఆరు గ్యారంటీలకు 1,92,617 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో గృహజ్యోతి పథకంలో 200 యూనిట్లకు సంబంధించి 1,42,966 మంది అర్హులుగా పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారిని అర్హులుగా ప్రకటించారు. జిల్లాలో తెల్లరేషన్ కార్డులు 1,73,768 ఉన్నాయి. వారిలో ఎక్కువ శాతం ఉచిత విద్యుత్‌కు అర్హులుగా ఉన్నారు. బోయినపల్లి మండలంలో 11905 కార్డులు, చందుర్తి 10,963, గంభీరావుపేట 14,404, ఇల్లంతకుంట 15,553, కోనరావుపేట 13,919, ముస్తాబాద్ 14,385, రుద్రంగి 4846, సిరిసిల్ల 26,833, తంగళ్లపల్లి 14,099, వీర్నపల్లి 4205, వేములవాడ 19,568, వేములవాడ రూరల్ 7440 కార్డులు, ఎల్లారెడ్డిపేటలో 15648 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో ఉచిత విద్యుత్ అర్హులే ఎక్కువగా ఉన్నారు. అద్దెకు ఉంటున్న వారికి కూడా తెల్ల రేషన్ కార్డులు ఉండడంతో వారి వివరాలు నమోదు చేయడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

● ఆసక్తి చూపని అద్దెకుండేవారు

సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతోపాటు మండల కేంద్రాల్లో ఎక్కువగా అద్దెకు ఉంటున్నవాళ్లు ఉన్నారు. వీరు వినియోగించుకునే విద్యుత్‌కు విడిగా కనెక్షన్లు ఉన్నాయి. తాము ఉపయోగించుకుంటున్న యజమానులు కనెక్షన్లకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయిస్తున్నారు. అద్దెకు ఉంటున్న వాళ్లలో కొందరు ఖాళీ చేసి వెళ్లిపోతామని ఆసక్తి చూపడం లేదు. మరికొందరు యజమానులే వివరాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారు. వివరాలు ఇవ్వడం ద్వారా చిక్కులు ఏర్పడుతాయేమోనని ఆందోళనకు గురవుతున్నారు.

● మిగిలింది ఒక్కరోజే

సిరిసిల్ల సెస్ పరిధిలో గృహ వినియోగ కనెక్షన్ దారుల వివరాల సేకరణ ఈ నెల 15వ తేదీ నాటికి పూర్తి చేయడానికి విద్యుత్ శాఖ లక్ష్యం నిర్దేశించింది. కేవలం ఒక్కరోజే మిగిలి ఉండడంతో విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల వద్దకు వస్తారా? లేదా కార్యాలయాలకు వెళ్లాలా? అనే సందిగ్ధంలో పడిపోయారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,78,011 గృహ వినియోగదారుల కనెక్షన్లు ఉండగా ఇప్పటివరకు 99,064 వినియోగదారుల వివరాలు మాత్రమే అప్‌లోడ్ చేశారు. చివరి రోజు కావడంతో గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సెస్ ప్రధాన కార్యాలయంలో పది కౌంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లలో జిల్లాలోని 13 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన వారు వివరాలు అందించవచ్చని సెస్ అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు అప్‌లోడ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మండలాల వినియోగదారులు సిరిసిల్ల సెస్ ప్రధాన కార్యాలయానికి రావాలంటే వ్యయ ప్రయాసాలకు గురికావాల్సిన పరిస్థితి ఉందని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

సెస్ పరిధిలో ఆన్‌లైన్ వివరాలు

మండలం	లక్ష్యం	అప్‌లోడ్
సిరిసిల్ల	36,449	18,522
కోనరావుపేట	11,308	7541
తంగళ్లపల్లి	16,838	9438
ఇల్లంతకుంట	14,575	9160
వేములవాడ టౌన్	18,252	5938
వేములవాడ అర్బన్/రూరల్	14,151	8642
బోయినపల్లి	12,210	6903
చందుర్తి	11,939	7943
ఎల్లారెడ్డిపేట	17,783	10,833
ముస్తాబాద్	12,727	6969
గంభీరావుపేట	11,779	7175
మొత్తం	1,78,011	99,064

అనంత పద్మనాభస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ, ఫిబ్రవరి 14: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో లక్ష్మీ అనంత పద్మనాభ స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. రేవతి నక్షత్రం సందర్భంగా తొలుత రాజ రాజేశ్వర స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అనంతరం లక్ష్మీఅనంత పద్మనాభ స్వామికి పంచోపనిషత్ ద్వారాభిషేకం నిర్వహించారు. అనంతరం పరివార దేవతార్చనలు, సాయంత్రం సదస్యం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

రాష్ట్ర స్థాయి అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 14: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డుల కోసం మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేసే అవార్డుల కోసం సామాజిక, ఆర్థిక సాధికారత రంగాల్లో విశేష కృషి చేస్తున్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా కలెక్టరేట్‌లోని సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 14 : పదోతరగతి విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి సూచించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ పరీక్షల కరపత్రాలను టౌన్ సీఐ రఘుపతి బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 19, 20వ తేదీల్లో టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు పరీక్షలు దోహద పడుతాయన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మాల్లారపు ప్రశాంత్, జిల్లాఉపాధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్, జూలపల్లి మనోజ్, కుర్ర రాకేష్, అదిత్య, అనిల్, అంజి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 14: జిల్లా స్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ ఎంపిక పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బుధ వారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జిల్లా స్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ ఎంపిక పోటీలను నిర్వహించారు. రైడింగ్, ఆంటీరైడింగ్‌లో నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులను నల్గొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి, ఉపాధ్యక్షుడు బొడ్డు రాములు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముసుగు మల్లారెడ్డి, సిరిసిల్ల మండల అధ్యక్షుడు బొడ్డు నారాయణ, కోశాధికారి అనిల్, సభ్యుడు రవి, శ్రీను, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్‌కే.రాజ్‌కుమార్, మహేష్ పాల్గొన్నారు.

నాగంపేటలో సరస్వతీదేవి విగ్రహప్రతిష్ఠాపన

గంభీరావుపేట, ఫిబ్రవరి 14 : గంభీరావుపేట మండలం నాగంపేట ప్రాథమిక పాఠశాలలో రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. రాచర్ల రవిచంద్‌శర్మ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రుద్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో అర్ధమండల శివదీక్షలు ప్రారంభం



శివ దీక్ష స్వీకరిస్తున్న భక్తులు

వేములవాడ, ఫిబ్రవరి 14: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో బుధవారం అర్ధ మండల శివదీక్షలు ప్రారంభమయ్యాయి. వసంత పంచమి సందర్భంగా ఆలయంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకులు సుమారు వెయ్యి మంది భక్తులతో శివదీక్ష మాల ధారణ చేశారు. ఏటా శివరాత్రి ముందు శివుడి మాలధారణ చేసి, శివరాత్రి లింగోద్భవ సమయంలో మాల విరమణ చేయడం రాజన్న క్షేత్రంలో ఆనవాయితీ. శివదీక్ష స్వీకరించిన స్వాముల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గురుస్వాములు వాసాలమర్రి గోపి, తమ్మల సంతోష్, సంజీవ్, మచ్చ కిషన్, రాపల్లి శ్రీధర్, మ్యాన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేస్తున్న అర్చకులు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 14: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో గీతా మందిరం 24వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ, యజ్ఞవల్క దిలీప్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం శ్రీవల్లి దేవసేన సహితా సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ స్థాపన చేపట్టారు. పాలెపు రవీందర్ శర్మ, నరహరి శర్మ, రాము శర్మ, విద్యాధర శర్మ, రామచంద్ర శర్మ, సందీప్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మచారి, లక్ష్మారెడ్డి, బద్దం రాంరెడ్డి, చేపూరి శ్రీకర్, శాగ రాజేశం, సత్తయ్య, ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మారోజు శంకరచారి, ఈశ్వరయ్య, కిరణ్, దేవరాజు చారి, జొన్నల శ్రీనివాస్, నాగరాజు, లలితమ్మ, పందిర్ల సుజాత, పయ్యావుల మంజుల పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా అధికారులు



కలెక్టర్‌ను కలిసిన ఏపీఆర్వో శారద



జడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన జడ్పీ సీఈవో

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : ఇటీవల జరిగిన బదిలీల్లో వచ్చిన జిల్లా అధికారులు బుధవారం కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పౌరసంబంధాల అధికారి (ఏడీ) మామిండ్ల దశరథంతో కలసి అదనపు పౌరసంబంధాల అధికారి శారద, నూతనంగా బదిలీపై వచ్చిన జడ్పీ సీఈవో ఉమారాణి, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ పూజారి గౌతమికి పూల మొక్కలను అందజేశారు.

● జిల్లాలో ప్రజాసంబంధాల అధికారిగా ఉత్తమ సేవలు అందించి బదిలీల్లో భాగంగా హైదరాబాద్‌కు వెళ్తున్న సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మామిండ్ల దశరథంను కలెక్టర్ అనురాగ్ జయంతి సన్మానించారు. ఏపీఆర్వో కొప్పుల రవి, పబ్లిసిటీ అసిస్టెంట్ వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

● బదిలీపై వచ్చిన జిల్లా అధికారులు బుధవారం జిల్లాపరిషత్‌లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

● సిరిసిల్ల కలెక్టరేట్: జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అదనపు పౌర సంబంధాల అధికారిగా శారద బుధవారం విధుల్లో చేరారు.

సిరిసిల్ల క్రైం: సిరిసిల్ల స్పెషల్ బ్రాంచి డీఎస్పీగా జి .మహేష్ బాబును నియమిస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహేష్ బాబు గతంలో బోయినపల్లి ఎస్సైగా పని చేశారు.

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట ఎంపీడీవోగా శ్రీనివాసమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇల్లంతకుంటకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన ఎంపీవో మీర్జా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తానన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ తహసీల్దార్‌గా ఆర్.సురేశ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా పనిచేసిన సురేశ్ బదిలీపై ముస్తాబాద్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన గణేశ్ వేములవాడ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు. తహసీల్దార్ సురేశ్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేశారు.

●ముస్తాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధి కారిగా భాస్కరశర్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ఎంపీడీవోగా పనిచేసిన భాస్కర శర్మ బదిలీపై ముస్తాబాద్ ఎంపీడీవోగా వచ్చారు. ముస్తాబాద్ ఎంపీడీవోగా పనిచేసిన రమాదేవి బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లారు.

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి: ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి రెండు మండలాల ఎంపీడీవోగా సత్తయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీవోగా పనిచేసిన చిరంజీవి జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. వీర్నపల్లి మండలానికి ఎంపీడీవో లేకపో వడంతో ఎంపీవో ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలి



మాట్లాడుతున్న ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి

వేములవాడ, ఫిబ్రవరి 14: రాజరాజేశ్వరస్వామి దర్శనం కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అందరూ సహకరించాలని ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి అన్నారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లు, యజమానులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాజన్న దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నందున ప్రధాన రహదారితోపాటు ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందన్నారు. వాహనాలు, ఆటోల రాకపోకలతో భక్తులకు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్నందున మహాశివరాత్రి జాతర వరకు ప్రధాన ఆలయం మీదుగా రాజన్న ఆలయం వరకు ఆటోలను అనుమతించబోమన్నారు. రెండు బైపాస్ రహదారుల మీదుగా ఆటోలను అనుమతిస్తున్నందున ప్రజలకు యథావిధిగా సౌకర్యాలు అందించాలని సూచించారు. వేములవాడ పట్టణానికి అనేక ప్రాంతాల నుంచి ప్రజలు వస్తున్నందున దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం ఆటోలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ నాగేంద్రచారి, సీఐలు కరుణాకర్, శ్రీనివాస్, ఎస్సైలు అంజయ్య, దిలీప్ తదితరులు ఉన్నారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయించొద్దు



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 14: ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని ఓ కల్యాణమండపంలో జిల్లాలోని మెడికల్ షాపులు, ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మెడికల్ షాప్ ముందు భాగంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌కి సంబంధించిన పోస్టర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మత్తుపదార్థాల నివారణకు జిల్లా పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలకు మెడికల్ షాప్ యజమానులు సహకరించాలన్నారు. యువత సింథటిక్ డ్రగ్స్ వైపునకు ఆకర్షితులవుతున్న నేపథ్యంలో మెడికల్ షాపుల నిర్వాహకులు మత్తు మందుల కోసం వచ్చేవారి సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఇదే సమయంలో మెడికల్ షాపుల నిర్వాహకులకు రక్షణ కల్పించే విషయంలోనూ అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించి గడువు మీరిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు ఈ సమావేశంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ భవాని , సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి, మెడికల్ కౌన్సిల్ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం



ర్యాలీగా వస్తున్న బండి సంజయ్‌కుమార్

ముస్తాబాద్, ఫిబ్రవరి 14: కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మాజీ సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేశారని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండలంలోని చిప్పలపెల్లి, నామాపూర్, గూడురు, పోతుగల్, సేవాలాల్‌తండా, తెర్లుమద్ది, బందనకల్‌లో ప్రజాహిత యాత్రను మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పుల్వామా అమరవీరులకు నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే 13 వేల ఉద్యోగాల భర్తీ మాత్రమే చేస్తారా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదిలో 8 లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. కట్టె కాలే వరకు కేసీఆర్ తెలంగాణాను దోచుకుంటూనే ఉంటాడని, కేసీఆర్ అక్రమ ఆస్తులపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కేంద్రం నయా పైసా ఇవ్వలేదని కేసీఆర్, కేటీఆర్ పచ్చి అబద్ధాలు ఆడారన్నారు. కేంద్రం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందో వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నా మన్నారు. 10 ఏళ్లలో కేసీఆర్ గ్రామాలకు ఏం చేసిండో తెలపాలన్నారు. పేదల కోసం కొట్లాడుతున్న పార్టీ బీజేపీ మాత్రమేనన్నారు. 13 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు అపాయ్‌మెంట్ లెటర్లు ఇవ్వబోతున్నారని, వారందరికీ బీజేపీ తరఫున శుభాకాంక్షలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవే చివరి నియామక పత్రాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్‌ను అరెస్టు చేయడంతోపాటు ఆ కుటుంబ ఆస్తులను అమ్మి ప్రజలకు పంచే వాళ్లమన్నారు. కాంగ్రెస్ చెప్పే మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. వంద రోజుల్లో మహిళల ఖాతాల్లో రూ.2500 నగదు, రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యునిట్లు కరెంటు ఫ్రీ, రైతు బంధు రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారని, ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. వారం రోజుల్లో ఎన్నికల కోడ్ రాబోతోందన్నారు. కోడ్‌ను సాకుగా చూపి కాంగ్రెస్ హామీలను అమలు చేచకుండా చేతులెత్తబోతోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంజాగౌడ్, పట్టణ అధ్యక్షుడు మహేందర్, రమేశ్‌రెడ్డి, జనార్దన్‌యాదవ్, కళ్యాణ్‌యాదవ్, సంతోష్‌రెడ్డి, సత్యం, సంజీవ్, క్రాంతి, శ్రీకాంత్, శంకర్, బుర్ర శ్రీను, వెంకన్ననరేశ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా రైతు మృతి

గన్నేరువరం, ఫిబ్రవరి 14, మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు పంబాల కొమురయ్య(55) తన వ్యవసాయ క్షేత్రంలో బుధవారం మృతి చెందాడు. మృతుడి ముఖంపైన చేతులపైన కాలిన గాయాలు ఉండడంతో విద్యుదాఘాతంతో మృతి చెంది ఉంటాడని గ్రామస్థులు అనుకున్నప్పటికీ పడిపోయిన స్థలంలో ఎలాంటి విద్యుత్ తీగలు లేకపోవడంతో రైతు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య, ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించేందుకు కరీంనగర్‌కు తరలించారు. పోలీసులు దీనిపై లోతుగా దర్యాప్తు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. తండ్రి మృతిపై అనుమానాలున్నాయని కొమురయ్య కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పంపకాలకు వేళాయే!

» ఢిల్లీలోని ఉమ్మడి ఆస్తుల విభజనకు ముందడుగు

» 19.781 ఎకరాలలో.. ఏపీకి 11.356, తెలంగాణకు 8.245 ఎకరాలు

» తెలంగాణ ప్రతిపాదనకు ఏపీ ఓకే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న ఆస్తుల విభజనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉమ్మడి(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)భవన్ విభజనకు మార్గం సుగమమైంది. మొత్తం 19.781 ఎకరాలలో ఉన్న ఉమ్మడి భవన్ ఆస్తులలో ఏపీకి 11.356 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఏపీ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ స్పందనను కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో గత నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్ అధికారులతో కేంద్ర హోంశాఖ కీలక సమావేశం నిర్వహించింది. అనంతరం ఉమ్మడి ఆస్తుల విభజనపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఏపీ భవన్ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.315 ఎకరాలు, శబరి బ్లాక్‌తో పాటు అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణకు గురైన ప్రాంతం) ఉన్న 0.512 ఎకరాలు, నర్సింగ్ హాస్టల్ 3.359 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో 2.396 ఎకరాలు ఏపీకి ఇచ్చేలా ప్రతిపాదన చేశారు. అదే విధంగా శబరి బ్లాక్ కింద ఉన్న 3 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో ఉన్న 5.245 ఎకరాలు తమకు కేటాయించేలా తెలంగాణ ప్రతిపాదన చేసింది. అయితే తమకు ప్రతిపాదించిన అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణలు) ఉన్న ప్రాంతం(0.512 ఎకరాలు) విలువ దాదాపు రూ.250 కోట్లు అని, ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోలేకపోతే అందుకు సరి సమానమైన భూమిని శబరి బ్లాక్ లేదా పటౌడీ హౌస్‌లోని భూమి నుంచి కేటాయించాలని ఏపీ షరతు విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరుతూ కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది.

58:42 నిష్పత్తిలో పంపకాలు..

ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్‌కు భూములు, భవనాలు సహా దాదాపు రూ.9,913.505 కోట్ల(దాదాపు పది వేల కోట్లు) విలువైన ఆస్తులు ఉన్నాయి. గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్ అనే విభాగాల కింద ఉమ్మడి భవన్ ఆస్తులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి బయట ఉన్న ఆస్తులను రెండు తెలుగు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచారు. కాగా, భవన్ పంపకాలలో ఏపీకి 58.32శాతం, తెలంగాణకు 41.68 శాతం ఆస్తులు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పటౌడీ హౌస్‌లోని 5.245 ఎకరాల్లో నూతన తెలంగాణ భవన్ నిర్మించేందుకు సిద్ధమవుతోంది.



తమ సోదరుడి పాడె మోస్తున్న మల్లు భట్టి విక్రమార్క, రవి

సోదరుడికి కన్నీటి వీడ్కోలు పలికిన భట్టి

» పాడె మోసి నివాళులు

వైరా, ఫిబ్రవరి 14: అనారోగ్యంతో మృతిచెందిన విశ్రాంత ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. డాక్టర్ వెంకటేశ్వర్లు సోదరులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఆయన పాడె మోసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు ముందు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రతో ఆయన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురానికి తీసుకువచ్చారు. గంటసేపు గ్రామస్థుల సందర్శనార్థం అక్కడ ఉంచారు. ఆ తర్వాత ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రంలో భారీగా అధికారుల బదిలీలు

» మునిసిపల్ కమిషనర్లు, వ్యవసాయశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు 95 మంది డీఎస్పీలకు స్థానచలనాలు

» జీహెచ్ఎంసీలో కమిషనర్ల బదిలీలు చర్చనీయాంశం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ మేరకు సంబంధిత శాఖలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న 114 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర మునిసిపల్‌శాఖ ఉత్తర్వులిచ్చింది. మంగళవారం 40 మంది కమిషనర్లను బదిలీ చేయగా బుధవారం మరో 74 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రధానంగా జీహెచ్ఎంసీ పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న మునిసిపల్ కమిషనర్ల బదిలీ చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏళ్లుగా జీహెచ్ఎంసీ పరిధిలో తిష్టవేసిన పలువురు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు స్థానచలనం కల్పించారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖలో పనిచేస్తున్న తొమ్మిది మంది అసిస్టెంట్ డైరెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్ డీఏవోగా అభిమన్యు, భద్రాద్రి కొత్తగూడెం డీఏవోగా బి.బాబూరావు, సూర్యాపేట డీఏవోగా శ్రీధర్‌రెడ్డిని నియమించారు. పలు డివిజన్లకు ఏడీఏలను కూడా మార్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సివిల్, తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం 110 మంది డీఎస్పీలు బదిలీ కాగా రెండో జాబితాలో మరో 95 మందిని బదిలీ చేశారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సార్వత్రిక సమ్మె

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న నిర్వహించనున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు, రైతుసంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చాయని పేర్కొన్నాయి. ఈ మేరకు వామపక్ష పార్టీల తరఫున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐఎంఎల్(ప్రజాపంథా) పోటు రంగారావు, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) చలపతిరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

'కాళేశ్వరం' బాధ్యులను ఎందుకు అరెస్టు చెయ్యలే?

» ఎంపీ బండి సంజయ్

సిరిసిల్ల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంతేకాక, ఎన్నికల టికెట్ కోసం కన్నకొడుకు పేరునే మార్చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. కేటీఆర్ అసలు పేరు కల్వకుంట్ల అజయ్‌రావు అని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో బండి సంజయ్ బుధవారం ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తనకు టికెట్ ఇవ్వడం లేదని తెలుసుకున్న కేసీఆర్.. అజయ్‌రావును తీసుకెళ్లి మీ పేరే పెట్టుకున్నానని ఆయనకు చెప్పి టికెట్ తెచ్చుకున్న మోసగాడు కేసీఆర్ అని విమర్శించారు. అబద్ధాలు, మోసాల్లో కేటీఆర్ అయ్యను మించిపోయాడని ఎద్దేవా చేశారు. అయ్య(కేసీఆర్) ఏక్ నంబర్ అయితే కొడుకు(కేటీఆర్) దస్ నంబరని అన్నారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 1,408 కోట్లు నిధులు ఇచ్చిందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి ఓటు వేసినట్లేనని తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడితే కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వడం న్యాయమా? అని అడిగారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, ఎన్నికల కోడ్ నెపంతో ఆ పార్టీ నేతలు తప్పించుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో 2 లక్షల మందికి 'ముఫ్త్ బిజిలీ'!

(మొదటి పేజీ తరువాయి)

తొలిదశలో భాగంగా 34,59,585 మందికి ఉచితంగా విద్యుత్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రధాని మోదీ ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజన రాష్ట్రంలో సంపూర్ణంగా అమలయితే దాదాపు 2 లక్షల మందికి లబ్ధి చేకూరవచ్చని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వంపై గృహజ్యోతి భారం స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, ప్రతీ నెల 150 యూనిట్ల దాకా విద్యుత్ వినియోగించేవారికి 1-2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం ఉంది. దీనికి రూ.1.10 లక్షలు వ్యయం కానుండగా... రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన రూ.50 వేలు సొంతంగా పెట్టుకోవాలి. 150 యూనిట్ల విద్యుత్ వాడకానికి నెలకు రూ.700 దాకా బిల్లు వచ్చే అవకాశం ఉండగా... సోలార్ యూనిట్‌తో రూ.625 మేర ఆదా అవుతుందని, బిల్లు కేవలం రూ.75 మాత్రమే చెల్లించే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. కేంద్ర పథకం కింద రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పు మీద) సోలార్ యూనిట్లు పెట్టుకుంటే... వేసవిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విద్యుత్‌ను సొంతంగా వాడుకోవచ్చు లేదా డిస్కమ్‌లకు విక్రయించుకోవచ్చు. చీకటిపడ్డాక సౌరవిద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది కాబట్టి ఆ సమయంలో బ్యాటరీలో నిల్వ చేసిన కరెంట్‌ను లేదా డిస్కమ్‌లు సరఫరా చేసే కరెంట్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. కాగా, వినియోగదారుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ధరను కేంద్రం ఖరారు చేయనుంది.

యూనిట్ల వినియోగం	సోలార్ ప్లాంట్	వ్యయం	కేంద్రం సబ్సిడీ	వినియోగదారుడు భరించాల్సింది
0-100	1 కిలోవాట్	రూ.60 వేలు	రూ.30 వేలు	రూ.30 వేలు
150	2 కిలోవాట్లు	రూ.1.10 లక్షలు	రూ.60 వేలు	రూ.50 వేలు
300	3 కిలోవాట్	రూ.1.65 లక్షలు	రూ.78 వేలు	రూ. 87 వేలు

ముఫ్త్ బిజ్లీ యోజన

ముఫ్త్ బిజ్లీ యోజనలో ఒక కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు లేదా అంతకన్నా ఎక్కువ కిలోవాట్ సోలార్ ప్లాంట్లకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుంది.

భారీగా పెరిగిన సబ్సిడీ

సోలార్ రూఫ్‌టాప్ పథకం ప్రారంభించిన కొత్తలో కేంద్రం 3 కిలోవాట్లదాకా 40 శాతం సబ్సిడీ ఇస్తుండేది. అయితే, క్రమేణా దీనిని తగ్గించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ప్రతి కిలోవాట్‌కు రూ.18 వేల చొప్పున 3 కిలోవాట్లకు రూ.54 వేలు సబ్సిడీ ఇస్తున్నారు. 3 కిలోవాట్ల నుంచి 10 కిలోవాట్ల దాకా కిలోవాట్‌కు రూ.9 వేల చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. ఇక అపార్టుమెంట్లు వంటి గ్రూప్ హౌసింగ్‌కు కిలోవాట్‌కు రూ.9 వేల దాకా సబ్సిడీ లభిస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజనలో సబ్సిడీని భారీగా పెంచారు. ఈ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం http://pmsuryaghar.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత ఇంటి పైకప్పు మీద సోలార్ యూనిట్ పెట్టుకోవచ్చు. దక్షిణ డిస్కమ్ (ఎస్పీడీసీఎల్-హైదరాబాద్) పరిధిలో 80 మంది, ఉత్తర డిస్కమ్ (ఎన్పీడీసీఎల్-వరంగల్) పరిధిలో 82 మంది సోలార్‌ప్లాంట్ విక్రేతలు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరిన 36 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కొత్తగూడెం టౌన్/వైరా/సూర్యాపేట, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. కొత్తగూడెం, సూర్యాపేట మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందిన ఓ కౌన్సిలర్‌తో పాటు పలువురు మహిళా కౌన్సిలర్ల భర్తలు, బంధువులు సుమారు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరంతా బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఏఐసీసీ పరిశీలకుడు రోహిత్‌చౌదరి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 19న కొత్తగూడెం చైర్‌పర్సన్ సీతాలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నో హై డ్రామాల మధ్య సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని బీఆర్ఎస్ నిలబెట్టుకున్నప్పటికీ బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం చేజారిపోతున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని ఆశించిన 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను, ఆమె భర్త దిలీప్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రెండు ఇళ్లలో చోరీ

● 50 వేల నగదు, వెండి వస్తువులు అపహరణ

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 14: సిరిసిల్ల పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని మార్తనపేట్ మాజీ సర్పంచ్ వంశీ ఇంట్లో రెండవ అంతస్తులో అద్దెకు ఉంటున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ ఇంట్లో మంగళవారం చోరీ జరిగింది. జిల్లెల్ల వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ ఇంటికి తాళం వేసి శుభకార్యంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు తాళం పగులగొట్టి లోనికి చొరబడి ఇంట్లో ఉన్న 50 వేల నగదు, విలువైన వెండి చెంబు, రెండు పల్లాలు, ఒక దేవుడి చిన్న విగ్రహాన్ని ఎత్తుకెళ్లారు. ఇంతటితో ఆగకుండా అదే అంతస్తులో అద్దెకు ఉంటున్న మరో ఇంటి తాళం పగులగొట్టి లోనికి చొరబడినప్పటికీ దొంగలకు ఏమీ దొరకలేదు. ఆ తర్వాత మరో ఇంట్లో చోరీకి యత్నించి విఫలమై చివరికి పక్కింటి బానోతు గోపికి చెందిన ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి దానిపై ముగ్గురు దొంగలు పరారయ్యారు. అయితే అదే భవనంలోని మొదటి అంతస్తులో సిరిసిల్ల డీఎస్పీ అద్దెకు ఉంటున్నారు. అయినప్పటికీ దొంగలు ప్రవేశించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు టౌన్‌సీఐ రఘుపతి తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

మల్యాల, ఫిబ్రవరి 14 :మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అమ్ముల సుజాత (56) అనే మహిళ జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకొని బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మల్యాల ఎస్సై తెలిపారు. సుజాత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో బాత్‌రూమ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై రహీం తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



యుగంధర్

ఫైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 14: అల్లూరు గ్రామానికి చెందిన కొయ్యడ యుగంధర్ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాదరావు తెలిపారు. యుగంధర్ ఈ నెల 13వ తేదీ తెల్లవారు జామున అల్లూరులోని ఇంట్లో నుంచి కనిపించకుండా పోయినట్టు సీఐ తెలిపారు. కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని, యుగంధర్ తండ్రి కొయ్యడ రాజమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ పేర్కొన్నారు. యుగంధర్ ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని సీఐ పేర్కొన్నారు.

గంజాయి విక్రయదారుల రిమాండ్

మానకొండూర్, ఫిబ్రవరి 14 : మానకొండూర్‌లో ముగ్గురు గంజాయి విక్రయదారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని చెరువుకట్టు బస్టాండ్ వద్ద మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన వ్యాట అనిల్‌రెడ్డి, మానకొండూర్‌కు చెందిన షేక్ ఇస్మాయిల్, లింగాపూర్‌కు చెందిన ఏకుల భరత్ అనే ముగ్గురు మోటారు సైకిల్‌పై వెళ్తుండగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో వారి వద్ద నుంచి కిలో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని బుధవారం ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

అనుమానాస్పదంగా నాటుకోళ్లు మృతి

చిగురుమామిడి, ఫిబ్రవరి 14: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల లత అనే మహిళా రైతుకు చెందిన 130 నాటు కోళ్లు మృత్యువాత పడ్డాయని స్థానిక ఎస్సై బండి రాజేశ్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సదరు మహిళ తన వ్యవసాయ బావివద్ద వ్యవసాయంతో పాటు నాటు కోళ్ల ఫామ్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తోంది. బుధవారం ఉదయం వెళ్లి చూసే సరికి 130 నాటుకోళ్లు 13౦ నాటు కోళ్లు మృతి చెందినట్లు, తనకు అనేక అనుమానాలు ఉన్నాయని బాధితురాలు లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

గంభీరావుపేట, ఫిబ్రవరి 14: కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉందని తెలిసి కూడా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కొనసాగింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిందన్నారు. పనులపై నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసిన అప్పటి సీఎం కేసీఆర్ సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడం లేదన్నారు. కాళేశ్వరంపై కేంద్ర, రాష్ట్ర ఇంజనీరింగ్ నిపుణుల బృందం నివేదిక ఇచ్చిందని, విజిలెన్స్ సైతం రిపోర్ట్ ఇచ్చిన తరువాత మళ్లీ అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ గెలుపు ఖాయమని తేలడంతో ప్రజల దృష్టి మళ్లించటానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కాళేశ్వరం, కృష్ణా నీటి పంపకాల పేరుతో డ్రామాలు ఆడుతున్నాయని అన్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపిస్తామని మాట ఎందుకు తప్పుతున్నారో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమలం గుర్తుకు ఓటువేస్తే రాముడికి ఓటేసినట్టేనని, మన కల నెరవేర్చిన మోదీని మళ్లీ ప్రధానిని చేద్దామని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితిలో లేదన్నారు. అంతకు ముందు గంభీరావుపేట మండల కేంద్రంలోని పురాతన రామాలయంలో ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు రాణిరుద్రమ, మండల బీజేపీ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా నాయకులు కొక్కు దేవేందర్‌యాదవ్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు దెవసాని కృష్ణ, ప్రసాద్‌రెడ్డి, పత్తి స్వామిరాజు ఉన్నారు.



గంభీరావుపేటలో ప్రజాహిత యాత్రలో మాట్లాడుతున్న బండి సంజయ్

500 కోట్ల భూదాన్ భూములు కబ్జా

గంభీరావుపేట : ఓ అపర మేధావి నాపై ఏది పడితే అది మాట్లాడుతున్నాడని నన్ను గెలికితే నేను ఇంకా ఎక్కువ గెలుకుతానంటూ ఓ బీఆర్ఎస్ నేతపై ఎంపీ బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. గచ్చిబౌలిలో రూ.500 కోట్ల విలువ చేసే భూదాన్ భూములు కబ్జా చేసిన విషయం తనకు తెలుసన్నారు. బోయినపల్లి మండలం నర్సింగాపూర్‌లో 20 ఎకరాల భూమి వ్యవహారం, లోటస్ పాండ్ సమీపంలో అధికారులను పిలుపించుకుని నవ్వు ఏమేమి చేస్తున్నావో అంతా తెలుసని అన్నారు. తాను ఎలాంటి అక్రమ దందాలు చేయలేదన్నారు.

ఏసీపీ, సీఐల బదిలీలు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 14: కరీంనగర్ పీటీసీలో బీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జి మహేష్‌బాబును రెండు రోజుల కిందటే రామగుండం ఏసీపీగా బదిలీ చేయగా బుధవారం ఆ పోస్టింగ్‌ను రద్దు చేసి రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్‌బ్రాంచి డీఎస్పీగా నియామకం చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ వి మాధవిని రెండు రోజుల కిందట రామగుండం సీసీఆర్‌బీ ఏసీపీగా బదిలీ చేయగా తాజాగా ఆ బదిలీని రద్దు చేసి తిరిగి కరీంనగర్ సీసీఎస్ ఏసీపీగా నియామకం చేశారు. అలాగే కరీంనగర్ పీటీసీ డీఎస్పీ జి మధును సిద్దిపేట ఏసీపీగా బదిలీ చేశారు.

● జమ్మికుంట సీఐగా వి రవి నియామకమయ్యారు. జమ్మికుంట సీఐగా పనిచేసిన రమేష్‌ను ఇటీవలనే బదిలీ చేయగా అతని స్థానంలో ప్రస్తుం గోదావరిఖని ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న వరగంటి రవిని బదిలీ చేస్తూ మల్టీజోన్-2 ఐజీ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే కరీంనగర్ సీసీఎస్ సీఐగా పనిచేస్తున్న నంద లింగమూర్తిని గోదావరిఖని-2 టౌన్ సీఐగా బదిలీ చేశారు.

మేడిగడ్డ రావడానికి ముఖం చాటేసిన కేసీఆర్



మాట్లాడుతున్న గజ్జెల కాంతం

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 14: మేడిగడ్డ ప్రాజెక్టుకు వచ్చేందుకు కేసీఆర్‌కు ముఖం లేకనే నల్గొండలో సభపెట్టుకున్నారని, ఆయనకు పుట్టుకతోనే అబద్ధాలు ఆడడం అలవాటు అని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెలకాంతం ఆరోపించారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ స్కాములు చేయడం కోసం స్కీములు పెట్టాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 35 వేల కోట్ల రూపాయల వ్యయం అయితే, దానిని లక్ష 30 వేల కోట్ల రూపాయలకు పెంచి దోచుకుతిన్నారని ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 17 తేదీన హైదరాబాద్‌లోని సెంటర్ కోర్టులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని, నిజమైన ఉద్యమకారుడు అయితే కేసీఆర్ ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. కేసీఆర్ తన కుటుంబ పాలన కోసం పార్టీ పెట్టి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి సెంటిమెంటును వాడుకున్నాడన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ దొంగ దీక్షను నిజమని నమ్మి శ్రీకాంతచారితో పాటు వందల మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు సముద్రాల అజయ్, గజ్జల ఆనంద్‌రావు, కొంద్ర సంపత్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీల రద్దు

● పర్సన్ ఇన్‌చార్జిలుగా అధికారులు

వరంగల్‌టౌన్, ఫిబ్రవరి 14: రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలను రద్దు చేస్తూ మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మార్కెటింగ్‌శాఖ వరంగల్ రీజియన్ పరిధిలోని 110 వ్యవసాయ మార్కెట్లకు 48 మార్కెట్ల పాలకవర్గాలు రద్దయ్యాయి. ఇక మిగిలిన పాలకవర్గాలకు గతంతో సమయం ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 198 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను నియమించేందుకు మార్గం సుగమం కాగా.. ఆ మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నాహాలు చేసుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే పాలకవర్గాలు రద్దు కావడంతో పాలనపరమైన ఇబ్బందులు తలెత్తకుండా మార్కెటింగ్‌శాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. సెలక్షన్ గ్రేడ్ మార్కెట్ కమిటీలకు జేడీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా, స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కమిటీలకు డీడీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా అంతకంటే దిగువస్థాయి మార్కెట్ కమిటీలకు డీఎంవోలు పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా ప్రభుత్వం నియమించింది.

ఉమ్మడి జిల్లాలో రద్దయిన మార్కెట్ కమిటీలు ఇవే..

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి, గంగాధర, గోపాల్‌రావుపేట కమిటీలు, సిరిసిల్ల జిల్లాలోని పోత్గల్, గంభీరావుపేట్, రాచర్ల బొప్పాపూర్, రుద్రంగి, ఇల్లంతకుంట, బోయిన్‌పల్లి, వీర్నపల్లి మార్కెట్ కమిటీలున్నాయి. అలాగే జగిత్యాల జిల్లాలో పెగడపల్లి, వెల్గటూర్, రాయ్‌కల్, గొల్లపల్లి, ధర్మపురి, మల్యాల, కథలాపూర్,మేడిపల్లి మార్కెట్ కమిటీలు, పెద్దపల్లి జిల్లాలోని కమాన్‌పూర్, సుల్తానాబాద్, ధర్మారం, మంథని మార్కెట్ కమిటీలు రద్దయిన వాటిలో ఉన్నాయి.

కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్న దగ్గర మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను ఏర్పాటు చేసుకునేందుకు నేరుగా ప్రతిపాదనలు పంపిస్తారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలున్న చోట జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ప్రతిపాదనలు పంపించే అవకాశం ఉంది.

ఎంబీఏ, ఎంసీఏ పరీక్షల షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించనున్న ఎంబీఏ, ఎంసీఏ, మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు ఈనెల 26 నుంచి మార్చి5 వరకు జరగనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నవంబర్ 2023న నిర్వహించిన హోటల్ మేనేజ్‌మెంట్ 1,3,5వ సెమిస్టర్ ఫలితాలను పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్, విడుదల చేశారు. ఫలితాలను యూనివర్శిటీ వెబ్‌సైట్www.satavahana.ac.in,http://లోఅందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

బీఎస్సీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో జనవరి 2024 నిర్వహించిన బీఎస్‌సి(ఆనర్స్) (కంప్యూటర్ సైన్స్) ఒకటో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. ఫలితాలనుwww.satavahana.ac.inaలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

నేడు జేఎల్ఎం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: జూనియర్ లైన్‌మెన్ సర్టిఫికెట్ల పరిశీలన, స్తంభం ఎక్కించే పరీక్షలను టీఎస్ఎన్‌పీడీసీఎల్, కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. అభ్యర్థుల చిరునామాలకు పోస్ట్ ద్వారా కాల్‌లెటర్లు పంపించామన్నారు. అందనివారు కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో కాల్‌లెటర్ పొందవచ్చన్నారు. జేఎల్ఎం నియామక కమిటీ ద్వారా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, పోలు ఎక్కించడం పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తామని ఎస్ఈ తెలిపారు.

బాలింత మృతి.. బంధువుల ఆందోళన

జమ్మికుంట, ఫిబ్రవరి 14: జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శిశువుకు జన్మనిచ్చిన అనంతరం ఓ బాలింత చికిత్స పొందుతూ మృత్యువాత పడింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందని ఆరోపిస్తూ మృతదేహంతో బంధువులు ఆసుపత్రి ఎదుట బుధవారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం తొగరాయి గ్రామానికి చెందిన జుంగోని మానస (24) రెండవ కాన్పు కోసం తల్లిగారి గ్రామం అయిన వీణవంక మండలం శ్రీరాములపేటకు వచ్చింది. ఈ నెల 12న జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ప్రసవం కోసం భర్త శ్రీకాంత్‌తో కలిసి వెళ్లింది. మరుసటి రోజు ఆపరేషన్ చేయగా, మగ శిశువుకు జన్మనిచ్చి అపస్మారక స్థితిలోకి చేరుకుంది. కొద్ది గంటల తర్వాత ఆరోగ్యం విషమించిందని, మెరుగైన చికిత్స నిమిత్తం ఇతర ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా, అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృత్యువాత పడింది. పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకుని వారిని శాంతింపచేశారు. మృతురాలికి భర్త శ్రీకాంత్, రెండేళ్ల కుమారుడు, మగ శిశువు ఉన్నారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

పోలింగ్ సిబ్బంది వివరాలు నమోదు చేయాలి


పరిశీలిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 14: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూంలో జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాల ఆన్‌లైన్ నమోదు తీరును బుధవారం అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో సిబ్బందికి విధులు కేటాయి ంచేందుకు వీలుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. వివ రాలు నమోదుచేసే సమయంలో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసు కోవాలన్నారు. నమోదు ఆధారంగా విధులు కేటాయించనున్నట్లు చెప్పారు.

నమూనా ఈవీఎం, వీవీప్యాట్‌ల పరిశీలన

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన నమూనా ఈవీఎం, వీవీప్యాట్‌లను కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. అనంతరం రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, డీఈవో రమేష్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, జిల్లా మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలు, తరలింపుపై చర్యలు


జరిమానా విధిస్తున్న అధికారులు

బోయినపల్లి, ఫిబ్రవరి 14: మట్టి అక్రమ తవ్వకాలు, నిల్వలు, తర లింపుపై కఠిన చర్యలు తప్పవని, చట్ట ప్రకారం మైనింగ్ అధికారుల ముం దస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు రఘుబాబు తెలిపారు. మంగళవారం బోయినపల్లి మండలం కేంద్రంలో 567 సర్వే నంబరులోని స్థలంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 1500 మెట్రిక్ టన్నుల చెరువు మట్టిని గుర్తించారు. రూ.1.80 లక్షల జరిమానా విధించారు. మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాపై మార్చి 31 వరకు స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఖనిజాలను తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా మైనింగ్ శాఖ అనుమతి పొందాలని, లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా, తవ్వకాలు చేసినా, నిల్వ చేసినా సమాచారం అందించాలని తెలిపారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

- చిన్నారులకు అక్షరాభ్యాసం


జోగాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రధాన అర్చకులు మధు గుండయ్య శర్మ ఆధ్వ ర్యంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సరస్వతి దేవి చిత్రపటాలకు పూజలు చేశారు.

ఇల్లంతకుంట: మండలంల గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని వాణీనికే తన్ పాఠశాలలో సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి అక్షారాభ్యాసం చేయించారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి ఇంగ్లీస్ మీడియం, నవజ్యోతి పాఠశాల, రాఘవేంద్ర పాఠశాలతోపాటు పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఉత్పలమాల, సుధ, స్రవంతి, షిబా తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని పలు ఆలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఆలయాలలో అర్చకులు అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. వైస్ ఎంపీపీ హేమ, ఎంపీటీసీ అరుణ్ కుమార్, ఎంపీవో నరేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేములవాడలో..

వేములవాడ: వసంత పంచమి పర్వదినం సందర్భంగా వేములవాడ పట్టణంలోని సరస్వతీశిశు మందిర్ పాఠశాలలో బుధవారం సరస్వతి జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వందమంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల ప్రధానాచార్యులు చిలుక గట్టు, బోధన


రుద్రంగిలో వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


సరస్వతీ జ్ఞాన యజ్ఞంలో విద్యార్థులు, తల్లిదండ్రులు

సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సరస్వతీపూజ నిర్వహించి విద్యా ర్థులతో అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చందుర్తి: చందుర్తి మండలం జోగాపూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ మ్యాకల గణేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సరస్వతి అమ్మవారికి పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షర అభ్యసం చేయించారు. ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్‌లు తిపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి కాంగ్రెస్ నాయకుల సన్మానం


సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 14 : ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా వచ్చిన జయంత్ కుమార్‌ను బుధవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. గ్రామపంచాయతీ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, గోగూరి శ్రీనివాసరెడ్డి, పందిర్ల సుధాకర్ గౌడ్, సత్యం, దేవరాజ్, భూపాల్ రెడ్డి, నాగిరెడ్డి, భగవంత రెడ్డి, ముత్యాల రవి పాల్గొన్నారు.

నేషనల్ మీట్‌కు తరలిన అథ్లెట్స్


గుజరాత్‌కు వెళ్తున్న జట్టు సభ్యులు, కోచ్, మేనేజర్

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 14 : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల పట్టణం నుంచి నేషనల్ మీట్‌కు జిల్లా అథ్లెట్స్(బాలబాలికలు)తరలివెళ్లారు. నేషనల్ మీట్‌కు వెళ్తున్న బాలబాలికలను అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023 డిసెంబరు 15న సిరిసిల్ల మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ కనబరిచిన బాలబాలికలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ నెల 16 నుంచి 18 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్న నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో ఆడనున్నట్లు తెలిపారు. అనంతరం బాలబాలికలకు టీషర్ట్‌ను పంపిణీ చేశారు. అథ్లెటిక్ జట్టు కోచ్‌గా అజయ్‌కుఎర్, మేనేజర్‌గా చంద్రశేఖర్ వెళ్లారు.

ప్రజలు తిరస్కరించినా అహంకారం పోలేదు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 14: ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధ వారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ తెచ్చింది ఒక్కడినేనని కేసీఆర్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీకి రావడానికి ఇష్టపడని నాయకుడు సానుభూతి కోసం నల్గొండలో సమావేశం నిర్వహించారని అన్నారు. ప్రజల సొమ్మును దుర్విని యోగం చేయడంలో బీఆర్ఎస్ నాయకులను మించిన వారు లేరన్నారు. నాయకులు కరివెద కర్ణాకర్‌రెడ్డి, ఎలగందుల ప్రసాద్, బడుగు లింగం, జమాల్, మామిడి నరేష్, మల్లేశం, రాజేశం, రమేష్, అనీల్, కనుకరెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డుల అందజేత

గంభీరావుపేట, ఫిబ్రవరి 14 : గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీలోని ఉర్దూ మీడియం హైస్కూల్, ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయ కుడు కొండూరు గాంధీ సొంత ఖర్చులతో బుధవారం 74 మంది విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేశారు. హైస్కూల్ హెచ్ఎం దేవయ్య, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రజనీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, పాఠశాల చైర్మన్ నవాజ్‌ఖాన్, నాయకులు గుర్రం రాజు గౌడ్, ఎలుక రాజు, మేడ భాస్కర్, ఎర్ర నర్సయ్య, కోట లింగం ఉన్నారు.

కోనరావుపేట ఎంపీడీవోగా శశికళ

కోనరావుపేట, ఫిబ్రవరి 14 : కోనరావుపేట ఎంపీడీవోగా శశికళ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కోనరావుపేటలో పనిచేసిన రామకృష్ణ బదిలీపై జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. కాగా పెద్దపెల్లి జిల్లాలో ఎంపీడీవో పనిచేసిన శశికళను కోనరావుపేటకు బదిలీ చేయగా బాధ్యతలు చేపట్టారు.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

చందుర్తి, ఫిబ్రవరి 14 : గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రేమానందం అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న చోరీలపై ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రాత్రి వేళల్లో జరుగుతున్న దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నరన్నారు. కొత్త వ్యక్తులుగానీ, అనుమానాస్పద వ్యక్తులుగానీ గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాపార సముదాయాలతోపాటు ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. యువకులు గస్తీ కాస్తూ పోలీసు వారికి సహకరించాలన్నారు. అనుమానితులుగా పేర్కొన్నవారి ఫొటోలు చూపిస్తూ గుర్తిస్తేపోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

గ్రామాల్లో రాత్రిపూట పహారా కాస్తున్న యువకులు

కోనరావుపేట, ఫిబ్రవరి 14 : కోనరావుపేట మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు గ్రామాల్లో రక్షక దళాలను ఏర్పాటు చేయడమే కాకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దీంతో యువత రాత్రిపూట పహారా కాస్తున్నారు. కోనరావుపేట మండలం మంగళపల్లి, నిమ్మపల్లి తదితర గ్రామాల్లో యువకులు దొంగలు పడకుండా రాత్రంతా కాపాలు ఉంటున్నారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చందుర్తి, ఫిబ్రవరి 14 : చందుర్తి మండలం కొత్తపేటలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా జడ్పీటీసీ నాగం కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్, గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల లాస్యప్రసాద్, నాయకులు స్వామి, సంత పూరి బాలు, గంగ మల్లయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన బండి పైసల లొల్లి

- స్నేహితుడిని నమ్మించి గొంతు కోసిన యువకుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగేంద్రచారి

వేములవాడ, ఫిబ్రవరి 14: ద్విచక్ర వాహనం విక్రయానికి సంబంధించిన డబ్బుల లొల్లి ఏకంగా ఓ యువకుడి ప్రాణాలు బలి తీసుకుంది. తన వద్ద కొన్న బండి పైసలు పూర్తిగా ఇవ్వకపోవడంతో పాటు నలుగురిలో చులకనగా మాట్లాడుతున్నాడని కక్ష పెంచుకొని కత్తితో గొంతు కోసి ప్రాణం తీయడానికి కారణమైంది. వేములవాడ పట్టణంలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక డీఎస్పీ కే నాగేంద్ర చారి బుధవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీకి చెందిన నిందితుడు బాబు, మృతుడు కురుకుంట్ల శ్రీధర్ స్నేహితులు. మూడు సంవత్సరాల క్రితం బాబు అపాచీ అనే ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేయగా, ఇద్దరిమధ్యన వచ్చిన చిన్న గొడవల కారణంగా బాబు అపాచీ వాహనాన్ని శ్రీధర్ కొద్ది రోజుల కింద పెట్రోల్ పోసి తగలపెట్టాడు. ఈ విషయంలో శ్రీధర్ బాబుకు లక్ష రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకొని 50 వేల రూపాయలు మాత్రమే ఇచ్చాడు. మిగతా డబ్బులు ఇవ్వకపోవడంతోపాటు స్నేహితుల ముందు బాబుతో చులకనగా మాట్లాడేవాడు. ఈ విషయాలను మనసులో పెట్టుకున్న బాబు కక్ష పెంచుకున్నాడు. శ్రీధర్‌తో తరచూ గొడవ పడేవాడు. ఈ క్రమంలో బాబు ఇటీవల ముంబాయి వెళ్లి 10 రోజుల కింద వేములవాడకు తిరిగి వచ్చాడు. బాబును చూసిన శ్రీధర్ కించపరిచే మాటలతో హేళన చేయగా బాబు విసిగిపోయాడు. శ్రీధర్‌ను ఎలాగైనా చంపాలని నిర్ణయిం చుకున్నాడు. సమయం కోసం వేచి చూసిన బాబు ఆదివారం రాత్రి 11 గంటలకు శ్రీధర్ ఇంటికి వెళ్లి బయటకు రావాలని కోరాడు. అతడి బైక్ పైనే ఇద్దరూ బయటకు వెళ్లారు. 2వ బైపాస్ రోడ్డు పక్కన సేఫ్స్ గెస్ట్ హౌస్ పక్కన ఖాళీ స్థలంలోకి తీసుకెళ్లాడు. రాత్రి సుమారు 11 గంటల సమయంలో శ్రీధర్‌కు బాగా మద్యం తాగించాడు. వెంట తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. శ్రీధర్‌కు చెందిన బండి పైన పారిపోయి తప్పించుకు తిరుగుతున్న కోరుకుంట్ల బాబును బుధవారం తిప్పాపూర్ శివారులోని శివపార్వతుల కాలనీ పక్కన నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద పట్టుకున్నట్లు, హత్యకు ఉపయోగించిన కత్తిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు, నిందితుడు బాబును రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. పట్టణ సీఐ కరుణాకర్, ఎస్సై అంజయ్య పాల్గొన్నారు.

రైతులు, కార్మికుల జీవితాలతో బీజేపీ చెలగాటం


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 14: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ విమర్శించారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చి రైతులను కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. మరోసారి ప్రజలను మభ్య పెట్టడానికే బండి ప్రజాహిత యాత్ర మొదలుపెట్టారన్నారు. ఎన్నికలు రాగానే యాత్రలు గుర్తుకొస్తాయా? అని ప్రశ్నించారు. తంగళ్లపల్లి మండలానికి ఎన్ని నిధులిచ్చారో చెప్పాలన్నారు. వేములవాడ, కొండగట్టు ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తీసుకొచ్చారని, సిరిసిల్ల నియోజకవర్గానికి ఎన్ని నిధులు ఇచ్చారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో యాత్రలు తప్ప అభివృద్ధి సంక్షేమం అంటే ఏమిటో సంజయ్‌కి తెలియదన్నారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడగడం, రాజకీయాలు చేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. అధికారం కోసం నరేంద్ర మోదీ దేశ ప్రజలను నిండా ముంచుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు ఈఎస్ఐ హాస్పిటల్, కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయించారన్నారు. నేరెళ్ల ఘటనలో చిత్ర హింసలకు గురైన బాధితులకు కేంద్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి న్యాయమూ జరగలేదన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్, రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పరుశురాం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గడ్డం మధుకర్, జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు భరత్ గౌడ్, మండల నాయకులు కటకం రాజశేఖర్, కొత్త రవి, జిల్లా ఫిషర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నాఉ.

వైభవంగా అధ్యయనోత్సవం.. పరమపదోత్సవం

- వేంకటేశ్వరస్వామి ఆలయానికి బ్రహ్మోత్సవ శోభ


హారతి ఇస్తున్న అర్చకుడు

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 14: జిల్లా కేంద్రంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవ శోభను సంతరించుకుంది. బుధవారం ఉదయం అధ్యయనోత్సవం, సాయంత్రం పరమపదోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తుల ముందు ద్రవిడ వేద పారా యణం మధ్య తొళ్లక్కము, ప్రబంధ పారాయణం చేశారు. ఈ సంద ర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారిని భక్తులు దర్శించి పులకించిపోయారు. పారాయణాలు, భజనలు, కీర్తనలతో ఆలయం మారుమోగింది. కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనారాయణాచార్యులు, నాగరాజాచార్యులు, వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో వుడుతల వెంకన్న పాల్గొన్నారు.

● అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

గాయకుడు, ఉత్సవాల కల్చరల్ ఆర్గనైజర్ సల్వాజి ప్రవీణ్ నేతృ త్వంలో ఉదయం హనుమాన్ సేవాసమితి జోగ శ్రీనివాస్ బృందం, సత్యసాయి సేవాసమితి, శ్రీరామదూత భజన మండళ్ల ఆధ్వర్యంలో భజనలు నిర్వహించారు. సాయంత్రం కట్ట వాణి శిష్య బృందం భక్తి కీర్తనలు, జమున, లలిత, కాళిదాసు భక్తి కీర్తనలు, ఉషాబాద్రి భరత నాట్య మండలి భరతనాట్యం, రంగాచార్యుల బృందం, సిద్ధి ఇషా, స్వప్నకుమారి కళక్షేత్ర మండలి కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంత గానో అలరించాయి..

● నేటి కార్యక్రమాలు..

గురువారం ఉదయం 9 గంటల నుంచి అంకురార్పణలో భాగంగా పాతబజార్ గౌరీశంకరాలయం నుంచి పుట్టమన్ను తేస్తారు. మధ్యాహ్నం సహస్ర కలశాభిషేకం, సాయంత్రం పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ధ్వజాధివాసం, రాత్రి 6.30 నుంచి శేషవాహనసేవ నిర్వ హిస్తారు.

అండగా ఉంటాను..

-నేరెళ్ల బాధితుడికి ఎంపీ బండి సంజయ్ భరోసా


హరీశ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ బండి సంజయ్

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 12: అండగా ఉంటాను.. న్యాయం పోరాటానికి ఎప్పుడూ మద్దతు ఉంటుందని నేరెళ్ల బాధితుడు కోల హరీశ్ కుటుంబానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. బుధవారం రాత్రి తంగళ్లపల్లి మండలంలోని భరత్‌నగర్, జిల్లెల్ల, నేరెళ్ల, సారంపల్లి, బద్దనపల్లి, పద్మనగర్‌లో బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర కొనసాగింది. యాత్రలో భాగంగా నేరెళ్లలో నేరెళ్ల బాధితుడు కోల హరీశ్ ఇంటికి వెళ్లారు. బాధితుడి తల్లి మంగళహారతితో స్వాగతం పలికింది. కుటుంబాన్ని పరామర్శించి వారికి 'నేను ఉన్నాను' అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ నేరెళ్ల బాధితులు న్యాయ పోరాటం చేస్తున్నారన్నారు. వారిక తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. బీజేపీ నాయకులు రెడ్డబోయిన గోపి, సత్యనారయణ, వెన్నమనేని శ్రీధర్‌రావ్, గజభీంకర్ సంతోష్, కోల హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆశ్రమంలోని వృద్ధులకు ఆటవిడుపు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 14: ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులు రోజం తా ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. రాష్ట్ర ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూచన మేరకు కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలతో ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం మండేపల్లి, ఎల్లారెడ్డిపేట వృద్ధులను బుధవారం నాంపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి తీసుకెళ్లారు.స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వ చనం అందజేశారు. వృద్ధులతో కలిసి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం భోజనాలు చేశారు.

● తమకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి, కలెక్టర్ అనురాగ్ జయంతికి వృద్ధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆశ్రమంపై ప్రత్యేక దృష్టిసారించి తమకు సినిమా, విహార యాత్రల అవకాశం కల్పించారని ఎప్పటికి మరిచిపోమని తెలిపారు. వారి వెంట ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమం సూపరిండెంట్ మమత, అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేష్, అరుణ, భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 14 : వసంత పంచమి సందర్భంగా వేములవాడ మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అగ్రహారం హనుమాన్ ఆలయంలోని సరస్వతి అమ్మవారి ఆలయానికి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల యువకులు పెద్దసంఖ్యలో శివదీక్షను చేపట్టారు.

యువతి చదువుకు ఆర్థిక సహాయం

రుద్రంగి ఫిబ్రవరి 14: రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పల్లి మనిషా అనే నిరుపేద యువతి చదువు కోసం గౌడ్స్ అఫీషియల్స్ ప్రొఫెషనల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మి నారాయణ బుధవారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మర్రిపల్లి చక్రవర్తి, విక్కుర్తి అంజయ్య, రామ్ గోపాల్, దులం సంపత్, పల్లి గంగాధర్, గంధం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ ప్రజలకు చేసిందేమిటి?

కోనరావుపేట, ఫిబ్రవరి 14 : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో బండి సంజయ్ ప్రజాహిత యాత్ర పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు కనిపిస్తున్నారని మండిపడ్డారు. ఎంపీ నిధులు మండలానికి ఎన్ని వచ్చాయో తెలపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్, యూత్ అధ్యక్షుడు బుర్ర రవీందర్, మాందాల లింబయ్య, శ్రీనివాస్, కమలాకర్ పాల్గొన్నారు.

దేవాలయానికి హుండీ విరాళం

కథలాపూర్, ఫిబ్రవరి 14 : మండలంలోని భూష ణ రావుపేట మర్రవ్వ దేవాలయానికి ప్రభుత్వ ఉపాధ్యా యుడు శ్రీరాములు రు. 35 వేల విలువైన హుండీని బ హూకరించారు. రాజస్థాన్ నుంచి ఈ హుండీ తెప్పించగా బుధవారం గ్రామపెద్దల సమక్షంలో అమ్మవారి సన్నిధిలో ఉంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మ న్ లోక బాపురెడ్డి, ముస్కు రాము, వాకిటి రాజరెడ్డి, పూం డ్ర ప్రతాప్‌రెడ్డి, మామిడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

కార్మికులను కష్టాల్లోకి నెట్టిన మోదీ



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు రుక్మిణి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 14: ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని కార్మికులను కష్టాలోకి నెట్టారని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు గొట్టె రుక్మిణి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని శివనగర్‌లో కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడం కోసం కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. అన్ని రంగాల కార్మికులు మోదీ తెచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రామ జన్మభూమి మందిరం అంటూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను పక్క దోవపట్టించడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ నెల 16 దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, కాంగ్రెస్ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, ఉపాధ్యక్షుడు గాజుల సాగర్, పట్టణ కార్యరద్శి కాసర్ల రాజు, వెల్గం రోజా, గోనె శరణ్య పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

దేశవ్యాప్త కార్మికుల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం, వి కిషోర్ అన్నారు. సిరిసిల్ల పట్టణం ఏఐఎఫ్‌టీయూ(న్యూ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నల్లచట్టాలను రద్దు చేస్తామన్న మోదీ ప్రభుత్వం అవే నల్లచట్టాలను దొడ్డిదారిలో అమలులోకి తీసుకొస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు ఎలిగేటిరాము, కూరపాటి సతీష్, పులక మురళి, కొమరయ్య, మారుపాక అంజయ్య పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: దేశవ్యాప్తంగా శుక్రవారం చేపట్టనున్న సమ్మెలో బీడీ కార్మికులు భాగస్వాములుకావలని సీఐటీయూ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సూరం పద్మ కోరారు. సిరిసిల్ల పట్టణంలోని పలు బీడీ కంపెనీల్లో గురువారం సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక చట్టాల రక్షణ, హక్కుల పరిరక్షణ సమ్మె చేపడుతున్నట్లు చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు కార్మికుల ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బెజుగం సురేష్ పాల్గొన్నారు.

వీర్నపల్లి: ఈనెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. వీర్నపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. సీఐటీయూ నాయకులు రాజ ఎల్లయ్య, మల్లారపు దేవయ్య, రైతు సంఘం నాయకులు జంగం అంజయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జోలపల్లి మనోజ్, అంజయ్య, నర్సయ్య పాల్గొన్నారు.